అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక
సంపుటి: 01 సంచిక : 152. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.25.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## కుదరని ఏకాభిప్రాయం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదమూడు నెలలైనా మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం కుదరటం లేదు. రాష్ట్రానికి ముఖ్యమంత్రితో కలిపి 18 మంది మంత్రులకు అవకాశముంది. కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిసి 12 మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పూర్తిగా ముఖ్యమంత్రి విచక్షణాధికారమే. అయినా రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన మంత్రి పదవులు ఖాళీగా ఉంచడమేంటన్న చర్చ జరుగుతున్నది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం చాలా సార్లు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినా తేల్చడం లేదనే ఆరోపణలు న్నాయి. ఆయా రాష్ట్రాల ఎన్నికల్లో బిజీగా ఉండటం వల్ల మంత్రివర్గ విస్తరణ ఆలస్యం మవుతున్నదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కానీ మంత్రి పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్లో తీవ్రమైన పోటీ నెలకొంది. దాన్ని సాధించుకునేందుకు ఎవరికి వారు పైరవీలు చేస్తున్నారు.

## రేషన్ కార్డులో 'డిలిట్' కోసం క్యూ..!

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కొత్త రేషన్ కార్డులకు ఒకవైపు దరఖాస్తుల వెల్లువ కొనసాగుతుండగా.. మరోవైపు అదేస్థాయిలో పాత కార్డుల్లోని పేర్ల తొలగింపు కోసం కార్డుదారులు సర్కిల్ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు. హైదరాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. దాదాపు పదేండ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులతో పాటు పాత రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడంతో జనం మీసేవా కేంద్రాలతో పాటు పౌరసరఫరాల శాఖ ఆఫీస్‌లకు పెద్దసంఖ్యలో వస్తున్నారు. దాంతో నగరంలోని తొమ్మిది సర్కిళ్ల పరిధిలో ఈనెల 8 నుంచి ఇప్పటివరకు 41వేల మంది పాత కార్డుల్లోని పేర్ల తొలగింపునకు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ఇక ఇలా వచ్చిన దరఖాస్తుల పరిశీలన అనంతరం అధికారులు పేర్లను తొలగిస్తున్నారు. దాదాపు 41వేల దరఖాస్తుల్లో.. ఇప్పటివరకు 17,027 అప్లికేషన్స్‌కు డిలిట్ ప్రక్రియ పూర్తి చేయగా.. మరో 24,197 దరఖాస్తుల తొలగింపునకు అధికారులు వేగంగా చర్యలు తీసుకుంటున్నారు.

# బరిలో ఎందుకులేరు?




నిజామాబాద్‌డెస్క్/కంఠేశ్వర్/ఆదిలాబాద్,అమృత్ తెలంగాణ: కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధులు/మంచిర్యాల 'ఉపఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌దే విజయం అని కేటీఆర్, హరీశ్‌రావు అంటున్నారు. అసలు ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీలో లేరో చెప్పాలి. ఉన్న ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉప ఎన్నికల కోసం బీఆర్ఎస్ కలలు కంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభుత్వం కూలింది. పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరఫున నిలబెట్టేందుకు అభ్యర్థులే కరువయ్యారు. అసలు మీ ఉద్దెర పంచాయితీ ఏంటీ..? ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని అంటున్నారు.. ఎవరికి ఓటు వేయాలని చెప్తారు. బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందమేంటో ప్రజలందరికీ తెలుసు.. ఫామ్‌హౌస్ నుంచి కేసీఆర్ కుట్రలకు దిగుతున్నారు..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్– ఆదిలాబాద్– నిజామా బాద్– మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం నిజామాబాద్, కరీంనగర్, మంచిర్యాలలో పర్యటించారు. ఆయా సభల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను కోరారు. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడంలో పట్టభద్రులు, నిరుద్యోగులు, విద్యార్థులు ముందుండి ఉద్యమాన్ని నడిపించారు. కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదేండ్ల కాలంలో వారికి చేసిందేమీ లేదు. పదేండ్ల కాలంలో వారు 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలే. నిరుద్యోగులంతా అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో కోచింగ్ సెంటర్ల చుట్టూ అనాథల లెక్క తిరిగారు. అయినా గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేయలే. ఒకవేళ వేసినా.. కోర్టులో వారే కేసులు పెట్టుకుంటూ ఉద్యోగాల భర్తీని అడ్డుకుంటుండే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలం లోనే 50 వేల ఉద్యోగాలు కల్పించాం. 11 వేల టీచర్ పోస్టులు, 15 వేల పోలీస్ కొలువులు, 6 వేల వైద్య సిబ్బంది నియామకం చేపట్టాం. అనేక డిపార్ట్‌మెంట్లలో ఉద్యోగాల భర్తీ చేపట్టాం. ఉద్యోగాలు భర్తీ చేసినట్టయితేనే కాంగ్రెస్‌కు ఓటెయ్యండి. లేకుంటే మిగతా వారికి ఓటు వేయండి' అని కోరారు. భావోద్వేగాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని చేసిన పని చెప్పకుండా ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టి వీధి నాటకాలు ఆడటమే బీజేపీ నాయకుల పని అని సీఎం విమర్శించారు. గుజరాత్ రాష్ట్రంలో 29 శాతం ముస్లింలకు రిజర్వేషన్‌లు అమలు అవుతున్నాయని, అదే విధంగా మధ్యప్రదేశ్, హర్యానా, బీహార్‌లోనూ ముస్లింలకు రిజర్వేషన్‌లు అమలవుతున్నట్టు గుర్తుచేశారు. బీసీల ఆత్మగౌరవం నిలబెట్టాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. బీసీల పట్ల మోడీకి చిత్తశుద్ధి ఉంటే తాము పెట్టిన బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. మోడీ మందకృష్ణ మాదిగను కౌగిలించుకుండు.. ముద్దుపెట్టుకుండు కానీ ఎస్సీ వర్గీకరణ చేయలేదని అన్నారు. 12 ఏండ్లుగా అధికారంలో ఉన్నా.. ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్పారు.

ప్రభాకర్‌రావును పట్టుకొస్తే 48 గంటల్లో అరెస్ట్

ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికా పారిపోయిన ప్రభాకర్‌రావును పట్టుకొస్తే 48 గంటల్లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కానీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజరు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజరు.. ప్రభాకర్‌రావును ఇండియాకు రప్పించే అవకాశం ఉన్నా.. బీఆర్ఎస్‌తో ఉన్న లోపాయికారి ఒప్పందంతో తీసుకురావడం లేదని అన్నారు. గొర్రెల స్కాం, ఈకార్ రేసులో ఈడీ ఎందుకు కేసు నమోదు చేయడం లేదని, పెద్దమొత్తంలో విదేశాలకు నగదు పంపిన కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. అమెరికా నుంచి పలువురిని బేడీలు వేసి మరీ పంపిస్తున్నారని, మరి ప్రభాకర్‌రావును ఎప్పుడు తీసుకొస్తావని బండి సంజరుని ప్రశ్నించారు. బీజేపీతో ఒప్పందంలో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని బరిలో దించలేదన్నారు.

అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి..

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఢిల్లీలో పరిచయాలు ఉన్నాయని, అయినా నిధులు రాకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. నిధులు వస్తే ఎక్కడ రేవంత్‌రెడ్డికి పేరు వస్తుందోనని అడ్డుకుంటున్నారని అన్నారు. మెట్రోకు అనుమతి రాకుండా కూడా అడ్డుకుంటున్నారన్నారు. యూపీలో గంగా, ఢిల్లీలో సబర్మతి నదిని ప్రక్షాళన చేస్తున్నారని, మరి హైదరాబాద్‌లోని మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోడీ అన్నారని, కానీ ఇందులో తెలంగాణ రాష్ట్రానికి వచ్చిందేమీ లేదన్నారు. నిరుద్యోగుల ను మోసం చేశారని, కిషన్‌రెడ్డి, బండి సంజరుకి మాత్రం రెండు ఉద్యోగాలు వచ్చాయని అన్నారు.

పదేండ్లలో రాని ఉప ఎన్నిక ఇప్పుడెందుకు వస్తది..

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో రాని ఉప ఎన్నిక ఇప్పుడు ఎందుకు వస్తదని సీఎం ప్రశ్నించారు. గతంలో ఉన్న కోర్టులే ఇప్పుడూ ఉన్నాయని, గతంలో ఉన్నట్టే స్పీకర్ ఇప్పుడూ ఉన్నారని తెలిపారు. అటు మోడీతో ఇటు కేసీఆర్‌తో కొట్లాడుతున్నానని, తమకు మనోధైర్యం పెరగాలి అంటే అండగా నిలబడాలని కోరారు. నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అన్ని సమస్యలు పరిష్కరించినట్టు చెప్పట్లేదని, కానీ పరిష్కరించే అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్టు తెలిపారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన మోడీ



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం–కిసాన్ నిధులు సోమవారం జమ అయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 19వ విడత నిధులను ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విడుదల చేశారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ.22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ.2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.

# యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు




వాషింగ్టన్:అమృత్ తెలంగాణ: ట్రంప్ ప్రభుత్వం యూఎస్ ఎయిడ్ సంస్థపై కక్ష కట్టినట్లు కన్పిస్తోంది. ఆ సంస్థ అందిస్తున్న విదేశీ సాయాన్ని ఇప్పటికే నిలిపివేసిన ప్రభుత్వం తాజాగా ఉద్యోగులపై వేటు వేసింది. 1,600 మందిని ఇంటికి సాగనంపింది. అమెరికా వెలుపల పనిచేస్తున్న కొందరికి నిరవధిక వేతన సెలవు మంజూరు చేసింది. ఇప్పుడు ఆ కార్యాలయంలో కీలక విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మాత్రమే మిగిలారు. 'సిబ్బందిని కుదించాలన్న చర్య కారణంగా మీపై ప్రభావం పడుతుందన్న విషయాన్ని తెలియజేసేందుకు విచారిస్తున్నాము' అంటూ సిబ్బందికి ఈ–మెయిల్స్ పంపారు. ఈ సమాచారాన్ని అందుకున్న వారు 24వ తేదీన ప్రభుత్వ సర్వీసును వదిలేయాల్సి ఉంటుందని అందులో తెలియజేశారు. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్‌లో నాయకులు, కీలక విధులు నిర్వహిస్తున్న కొందరు సిబ్బంది మాత్రమే మిగిలారు. 'కొన్ని కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తులు, ముఖ్య నాయకులు, నిర్దిష్ట కార్యక్రమాల కోసం ఉద్దేశించిన వారు మినహా యూఎస్ ఎయిడ్ నేరుగా నియమించుకున్న సిబ్బంది మొత్తం పాలనా సంబంధమైన సెలవులో ఉన్నట్లుగా పరిగణిస్తాం' అని యూఎస్ ఎయిడ్ ఉద్యోగులకు పంపిన నోటీసుల్లో తెలిపారు. నిరవధిక వేతన సెలవు లేదా పాలనా సంబంధమైన సెలవు అంటే ఉద్యోగిని తాత్కాలికంగా విధుల నుండి తప్పించడం అన్న మాట. అయితే వేతనాలు మాత్రం చెల్లిస్తూ ఉంటారు. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఆయన సన్నిహితుడు ఎలన్ మస్క్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. వాటిలో తాజా నిర్ణయం కూడా ఒకటి. గత ఆరు దశాబ్దాలుగా యూఎస్ ఎయిడ్ సంస్థ విదేశాలకు అందిస్తున్న సాయానికి వీరిద్దరూ ఇప్పటికే బ్రేక్ వేశారు. గత నెల 20న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన వెంటనే యూఎస్ ఎయిడ్ విదేశీ సాయంపై ట్రంప్ 90 రోజుల పాటు నిషేధాన్ని విధించారు. ఆకలి, ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న పలు పేద దేశాలకు యూఎస్ ఎయిడ్ ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. అంతేకాదు ప్రపంచవ్యాప్తంగా నిరాశ్రయులైన లక్షలాది మందికి ఆశ్రయం కల్పిస్తోంది. ట్రంప్ దెబ్బకు ఈ సహాయ కార్యక్రమాలన్నీ నిలిచిపోయాయి. అమెరికాతో పాటు వివిధ దేశాల్లో పనిచేస్తున్న వేలాది మంది యుఎస్ ఎయిడ్ ఉద్యోగులను తొలగించడానికి ఫెడరల్ జడ్జి శుక్రవారం ప్రభుత్వాన్ని అనుమతించారు. ఆ వెంటనే బుష్ ప్రభుత్వం ఉద్యోగులపై వేటు వేసింది. ప్రభుత్వ చర్యకు తాత్కాలికంగా అయినా బ్రేక్ వేయాలని ఉద్యోగులు మొర పెట్టుకున్నా అమెరికా జిల్లా జడ్జి కార్ల్ నికోల్స్ ససేమిరా అన్నారు.

# టన్నెల్‌లో స్లీపర్ డాగ్‌ల సేవలు




మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: ''ఆధునిక టెక్నాలజీతో టన్నెల్‌లో ఇరుక్కున్న నలుగురు కార్మికులు, ఇద్దరు సైడ్ ఇంజినీర్లు, ఇద్దరు ఆపరేటర్లను కాపాడటానికి ప్రయత్నం చేస్తున్నాం.. తోడిన కొద్దీ ఊట నీరు, ఒండ్రు మట్టి రావడంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. ప్రాణాలను ఫణంగా పెట్టి రక్షణ సిబ్బంది టన్నెల్‌లో సహాయక చర్యలు తీసుకుంటున్నారు'' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ఆయన టన్నెల్ ప్రమాద తీవ్రతను పరిశీలించారు. అధికారులు, సాంకేతిక సిబ్బందితో సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటికి తీసేందుకు కేంద్ర, రాష్ట్ర విపత్తు బృందాలతో పాటు నేవీ, ఆర్మీ, సింగరేణి, కేంద్ర ప్రభుత్వ రహదారుల విభాగం జేపీ నవయుగాకు చెందిన ఉన్నతాధికారుల బృందం ఇప్పటి వరకు ఏడు సార్లు టన్నెల్‌లో పరిశీలించింది. అక్కడ హైటెన్షన్ నెలకొంది. వారి వెంట 584 మంది నిపుణులైన సిబ్బంది ఉన్నారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన విపత్తులో ఈ బృందాలు సమర్థవంతంగా పనిచేశాయి. 14 మందితో కూడిన ర్యాట్ మైనర్స్‌ను ప్రభుత్వం రంగంలోకి దించింది. స్లీపర్ డాగ్‌లను సైతం ఇక్కడికి రప్పించామని మంత్రి అన్నారు. లోపల సహాయక చర్యలకు నీళ్లు, మట్టి ఆటంకంగా మారాయి. కార్మికులను రక్షించడానికి ప్రత్యామ్నాయ చర్యలకు సైతం వెనకాడబోమని మంత్రి చెప్పారు. వారు బయటకు సురక్షితంగా రావాలని ప్రార్థిస్తున్నా.. రక్షణ కోసం నాలుగు రోజులుగా ఇక్కడే ఉండి సొరంగంలోకి పోయి పరిస్థితులను పరిశీలిస్తున్నామని వివరించారు. 'ఉత్తరాఖండ్‌లో ఓసారి ఇలాంటి ప్రమాదమే జరిగింది.. 17 రోజుల తర్వాత వాళ్లని సురక్షితంగా బయటికి తీశారు.. ఆ బృందం ఇప్పుడు రెస్క్యూలో పాల్గొంది.. అందుకే వారంతా సురక్షితంగా వస్తారని తమ ఆశ..' అని మంత్రి అన్నారు.

ప్రమాదం విషయంలో కేటీఆర్ చిల్లర మాటలు మానుకోవాలి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో ప్రమాదాలు జరిగాయని . ఒక్క ఘటన పట్ల వారు బాధ్యాతాయుతంగా వ్యవహరించలేదని, ఈ ప్రమాదం విషయంలో కేటీఆర్ చిల్లర మాటలు మానుకోవాలని మంత్రి అన్నారు. ఒక్క బాధిత కుటుంబాన్ని అయినా పరామర్శించారా? ఫాంహౌస్ దాటి బయటకు వచ్చారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి టన్నెల్ వద్దకు వస్తే సెక్యూరిటీ సమస్య, సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందనే రాలేదని, అందుకే మంత్రులు, ఎమ్మెల్యేలు సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామని అన్నారు. సీఎం ఆదేశానుసారమే ఇక్కడ పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్మికులను కాపాడే వరకు రాజీలేని విధంగా ముందుకు కదులుతామని అన్నారు.

ముందుకు సాగని సహాయక చర్యలు

ఎస్ఎల్‌బీసీ దోమలపెంట సొరంగం టన్నెల్‌లో ఇరుక్కుపోయిన కార్మికులను రక్షించడానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ముందుకు సాగడం లేదు. అప్రోచ్ కెనాల్ నుంచి 14 కిలోమీటర్లు సొరంగం ఉంది. చివర 500 మీటర్ల దగ్గర టన్నెల్ రివిట్‌మెంటు కూలి బోరు మిషన్ మీద పడింది. బోరు మిషన్‌కు వెనుక ఉన్న వారు బయటకు వచ్చారు. మురదున్న వారు బయటకు రాకుండా మట్టి చేరింది. మట్టితోపాటు నీరు రావడంతో కార్మికుల పరిస్థితి ఎలా ఉందో అర్థం కావడం లేదు. ఐదు వందల మీటర్ల వరకు బురద, నీరు చేరింది. రెస్క్యూ టీమ్ ముందుకు కదలడానికి ఇది ఆటంకంగా మారుతోంది. మట్టి నీరు తోడనిదే కార్మికులను కాపాడటం కష్టం. అందుకే నూతన టెక్నాలజీని ఉపయోగిస్తే తప్ప కార్మికులను సురక్షితంగా కాపాడటం కష్టమని అధికారులు చెబుతున్నారు.

# అందుకే ఎస్ఎల్‌బీసీ ప్రమాద ప్రాంతానికి రేవంత్ రెడ్డి రాలేదు: మంత్రి



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడకు రాలేదని స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరగడంతో ఎనిమిది మంది అందులోనే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పార్టీ సీనియర్ నేత జానారెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఓ వైపు ఎనిమిది మంది ప్రాణాపాయ స్థితిలో ఉంటే కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమని అన్నారు. టన్నెల్ వద్ద ఘటనాస్థలికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాలేదంటూ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించడాన్ని మంత్రి తప్పుబట్టారు. ఎస్ఎల్‌బీసీ ఘటన తీవ్ర విషాదకరమైనదని, ఈ ప్రమాదం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన అన్నారు.

# ఏపీలో రైతులు కష్టాల్లో లేరట..!



అమరావతి :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా రైతులు ఎలా ఉన్నారో, వారి స్థితి గతులేంటో ప్రజలందరికీ తెలుసు. కానీ, ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దీనికి భిన్నమైన ప్రకటన చేశారు. 'నేడు ఏ రైతు కూడా కష్టాల్లో లేరు.' అని ఆయన చెప్పారు. అంతే కాదు. ఆ విషయం చెప్పడానికి తాము గర్విస్తున్నామని కూడా ఆయన అన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభల సభ్యులనుద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగంలో ఈ అంశం చోటుచేసుకుంది. గత ప్రభుత్వ విధానాలను ఆయన చాలాసార్లు ప్రస్తావించారు. 'గత పాలనా వ్యవస్థ దుష్పరిపాలన కారణంగా విధానాలు ఎంతో మంది రైతులను నిరాశ అంచులకు నెట్టాయి. నేడు, ఏ రైతు కూడా కష్టాల్లో లేరని చెప్పడానికి మేము గర్విస్తున్నాము.' అని ఆయన అన్నారు. 'గత ఐదేళ్ళుగా రైతులను ప్రభావితం చేస్తున్న జాప్యాలు, నష్టాలతో రాష్ట్రంలో వరి సేకరణ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంది. నేడు మేము, ఈ విధానాలను మార్చాము' అని ఆయన ప్రకటించారు. సమీకృత, సాంకేతిక ఆధారిత చొరవలపై దృష్టి సారించడం ద్వారా ఆర్థికంగా లాభదాయకంగా ఉండేలా చూస్తున్నట్లు తెలిపారు. సమృద్ధి, సమ్మిళితత్వం, సుస్థిరతతో స్వర్ణాంధ్రను సాధించడం తమ ప్రభుత్వ లక్ష్యమని గవర్నర్ చెప్పారు. ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త' అనే నినాదంపై దృష్టి సారిస్తూ ఉపాధికల్పనకు బలమైన పునాది వేయడమే తమ ప్రభుత్వ సమగ్ర విధానమని చెప్పారు. ఆత్మగౌరవం ఆర్థిక స్థిరత్వం రెండింటినీ తీసుకొచ్చే వృత్తులకు విలువ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ–ప్రైవేటు–ప్రజల భాగస్వామ్యం అనే ఒక వినూత్న పి–4 విధానానికి నాందిపలుకుతున్నట్లు గవర్నర్ తెలిపారు.అట్టడుగున ఉన్న 20శాతం మందికి మద్దతివ్వడానికి అగ్రస్థాయిలోని 10శాతం మందిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వ్యక్తులు, కుటుంబాలకు సాధికారిత కల్పించడం ద్వారా రోబోయో కొన్నేళ్లలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం స్వర్ణాంధ్ర లక్ష్యమని గవర్నర్ తెలిపారు. ఎస్సిల వర్గీకరణ కోసం, వర్గీకరణ విధి విధానాలను నిర్ణయించడానికి ఏక సభ్య సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు గవర్నర్ తెలిపారు. 4.93లక్షల మంది బలహీన, గిరిజన సమూహాలతో కలుపుకుని 27.39 లక్షల షెడ్యూల్డ్ తెగల సమగ్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పిల్లల చదువులుతల్లులకు భారం కాకూడదనే ''తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయబోతున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. కానీ ఎప్పటి నుండి అమలుచేస్తారన్నది చెప్పలేదు.

2027 నాటికి పోలవరం:

పోలవరం ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించామని 2027 నాటికి దాని వాస్తవ స్థాయికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని గవర్నర్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం అథారిటీ సలహాలను భేఖాతరు చేస్తూ నిర్మాణం కీలక దశలో ఉన్నప్పుడుఅమలు చేసే ఏజెన్సీని ఆకస్మికంగా మార్చడం వల్ల డయాఫ్రమ్ వాల్ కూలిపోవడానికి దారి తీసి, ప్రాజెక్టు జాప్యం కావడానికి కారణమైందన్నారు. లింక్ కాల్వ ద్వారా గోదావరి నది నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటిని బదిలీ చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే రాయలసీమను నీటిసురక్షిత ప్రాంతంగా మార్చుతుందన్నారు. రాష్ట్ర గవర్నర్‌కు అసెంబ్లీ ప్రాంగణంలో మండలి ఛైర్మన్ మోషే, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సిఎం చంద్రబాబునాయుడు స్వాగతం చెప్పారు. గవర్నర్‌కు ఇరువైపులా మండలి ఛైర్మన్, స్పీకర్ కూర్చున్నారు.

# ఏమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 24 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని బూర్గుపల్లి జి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా నాకిడి నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ప్రచారం లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,ని పట్టభద్రులు ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరడం జరిగింది వారి వెంట కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ముమ్మరంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..

.ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు.



నిర్మల్ జిల్లా ముధోల్ ఫిబ్రవరి 24 అమృత్ తెలంగాణ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి, గెలుపు కొరకు ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి, ఆదేశాల మేరకు వారి ఆధ్వర్యంలో ముధోల్ కాంగ్రెస్ శ్రేణులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కొరకు ముధోల్ మండలంలోని పలు గ్రామాల్లో ఓటర్లను ఓటు అభ్యర్థించారు. పట్టబద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వూట్కూరి నరేందర్ రెడ్డి,కి వేసి పట్టబద్రుల పక్షాన బాసటగా నిలవాలని కోరారు. పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో నరేందర్ రెడ్డి, సమర్థులని, ప్రభుత్వానికి పట్టభద్రులకు నరేందర్ రెడ్డి, వారధిగా ఉంటు పట్టభద్రుల సమస్యలు తీర్చగలరని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ముధోల్ జెడ్పిటిసి సూర్యం రెడ్డి, బైంసా ఏఎంసి డైరెక్టర్ రామ్ నాథ్ ,మాజీ ఎంపీటీసీ విట్టల్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఆరీఫ్ ఖాన్,ధూమ్ నాయక్, సాయినాథ్,నాయకులు విటల్ గ, భూమన్న,సుధాకర్, ఓయూ విద్యార్థి నాయకులు యోగేష్, మహిపాల్,ముత్తన్న , దిగంబర్, కన్నోల్ల రవికుమార్, సాయి, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు యాక్సిడెంట్. వైద్యం పొందుతూ మృతి

## నిజాంబాద్ లో ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రి నిర్లక్ష్యానికి యువకుడు బలి

## నిరుపేద కుటుంబానికి చెందిన సంతోష్ కుటుంబానికి ప్రభుత్వం చేయూతను అందించి ఆదుకోవాలని గ్రామస్తుల విన్నపం....



యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలతో వైద్యం పొందుతూ మృతి చెందిన సిందే సంతోష్ పటేల్ ఫైల్ ఫోటో



నిజాంబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతూ మృతి చెందిన యువకుడు

నిర్మల్ జిల్లా కుబీర్ అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రానికి చెందిన సిందే చంద్రబాయి గంగాధర్ పటేల్, దంపతుల మొదటి కుమారుడు సిందే సంతోష్ పటేల్ (30) గత పది రోజుల క్రితం సాయంత్రము 5 గంటలకు సిద్దూరు నుండి కుబీర్ కు ద్విచక్ర వాహనంపై బయలుదేరగా, కొద్దిసేపట్లోనే మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడం జరిగింది. అప్పటికే సంతోష్ పటేల్, తల పగిలి రక్తపు మడుగులో ఉన్నట్టు గమనించిన సోదరుడు చరణ్ పటేల్, గ్రామస్తుడు దొంతుల హరీష్ హుటాహుటిన నిజామాబాద్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, మూడు రోజుల తర్వాత తలకు శస్త్రచికిత్స చేశారు డాక్టర్లు. నిరుపేదలైన తల్లిదండ్రులు కొడుకు గురించి పూర్తి సమాచారం ఎవరు ఇవ్వకపోవడంతో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి నిజామాబాద్ వెళ్లి తనతో పాటు %బీజ్రూ% రాష్ట్ర ప్రెసిడెంట్ జాదవ్ సునీల్, వడ్నం వినాయక్, సూర్య ప్రకాశ్ రెడ్డి, శ్రీనివాస్ లెక్చరర్స్,ను ఆసుపత్రికి తీసుకువెళ్లి సంతోష్ పటేల్ యొక్క ఆరోగ్య విషయంపై పూర్తి సమాచారం డాక్టర్ల నుంచి తెలుసుకొని, హైదరాబాద్ తీసుకువెళ్దాము అనే సందర్భంలో సాయంత్రం నాలుగు




గంటలకు తుది శ్వాస వదిలాడు. చేతికి వచ్చిన కుమారుడు దూరమవ్వడంతో,తల్లిదండ్రులు ,భార్య, అర్ధనాధాలు చూసి,గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. నిరుపేదలైన తల్లిదండ్రులకు, భార్య, కుమారుడు ఉన్నందున ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, మానవతామూర్తులు, దాతలు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అడుగుజాడల్లో నడవాలి :జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిప ప్రాజెక్టు అధికారి ఖుష్భూ గుప్తా.



సభలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి








ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : సేవలాల్ జీవితచరిత్ర ప్రతి ఒక్కరికి అచరణీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం రాంలీలా మైదానంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీఓ తో కలిసి ముఖ్య అథితి గా హాజరై బోగ్ బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, బంజారా నృత్యం చేశారు . సాంప్రదాయ దుస్తులలో మహిళలు, యువతులతో కలిసి ఐటీడీఏ పీఓ సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో బంజార సేవ సంఘం జాతీయ అధ్యక్షుడు అమర్ సింగ్ తిలవత్, ఉత్సవ కమిటి అధ్యక్షుడు రాథోడ్ భీంరావ్, గజానంద్, పవన్నాయక్, జాదవ్ బలిరాం, అదే మనజీ, శివలాల్ నాయక్, సురేష్ రాథోడ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సమాజంలో ప్రతి మనిషి సమానమని ఏండ్ల క్రితమే సంత్ సేవాలాల్ తెలిపారన్నారు. సేవ గుణంతో అందరిని అక్కున చేర్చుకున్న మహానీయుడని కొనియాడారు. ఆయన జీవితచరిత్రను నేటి తరం వారు తెలుసుకుంటు కమ్యూనిటికి సంబంధం లేకుండా సేవ చేస్తే సమాజంలో ఉన్న కష్టాలు తొలుగుతాయన్నారు. ఆయన చూపిన మార్గం ద్వారా రాజ్యాంగంలో పలు ఆర్టికల్స్ ఉన్నాయని, స్వతంత్ర్యం కూడా అహింస మార్గం ద్వారానే సిద్ధించిందన్నారు. సేవాలాల్ సుక్తులను అన్ని వర్గాల వారు అచరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఐటిడిఎ పిఓ మాట్లాడుతూ 286 వ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితం లో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శకమని అన్నారు. ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటేఅని జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి నలుగురికీ ఆదర్శప్రాయంగా నిలవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు

## మొదటి ప్రాధాన్యత ఓటుతో బిజెపి అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలి బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్ పిలుపు... భాజపా అభ్యర్థి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేయాలని విజ్ఞప్తి... .. భాజపా నాయకుడు, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్...

అమృత్ తెలంగాణ: భాజపా నాయకత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సి . అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని భాజపా నాయకులు, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోన్ మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం అభివృద్ధి పథంలో దూసుకెళుతూ, యువతకు ఉద్యోగ,ఉపాధి రంగాలలో అవకాశాలు కల్పిస్తున్న భాజపా బలపరిచిన అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓట్లేసి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి నాయకులు సత్యనారాయణ గౌడ్

వీరిద్దరూ అంకితభావంతో నిరుద్యోగ యువత, ప్రజా సమస్యలను ప్రధా దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపే సత్తా ఉన్న నాయకులని వీరికి మీ అమూల్యమైన ఓట్లేసి విజయం చేకూర్చాలన్నారు. కార్యక్రమంలో భాజపా మండల పార్టీ అధ్యక్షుడు మార గంగారెడ్డి, భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం నరేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ మండల ఎన్నికల ఇన్చార్జి సంతోష్, భాజపా నాయకులు గడ్డం నర్సయ్య, ఉదయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# కళాశాలలో వీడ్కోలు సమావేశం



కుబీర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రథమ సంవత్సరా%శీ% విద్యార్థులు ద్వతీయ సంవత్సరా0 విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ కుమార్ విద్యార్థులను ఉదేశించి మాట్లాడారు. మార్చ్ లో నిర్వహించే వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల కు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.అదే విదంగా కళాశాలకు ఎంతో విలువైన భూమి దానం చేసిన భూదాత దొంతుల లింగన్న కు సన్మాంచారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు పాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నృత్యలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విజయ్ భాస్కర్, సంపత్, హనుమంత్ రావు శేఖర్, నర్సయ్య శ్రీనివాస్, రమేష్, మాదవి అశోక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాలొగొన్నారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న శ్రీ రాజరాజేశ్వర మందిరం

కుబీర్ :అమృత్ తెలంగాణ: ప్రతి ఏడాదిలో నిర్వహించే శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆలయనికి రంగులు వేసి విద్యత్ కాంతులతో వెలుగులు నిండుతుంది. కుబీర్ మండలంలోని పార్డిబి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర మందిరమంలో ప్రతి ఏడాది నిర్వహించే శివరాత్రికి ఆలయన్ని ముస్తబు చేస్తున్నారు. దింతో ఈ వేడుకలు ఐదు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ తెలిపారు. దింతో 26న తేదీ నుంచి జాతర 27న ఉదయం శ్రీరాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అదే రాత్రి 12 గంటలకు శివ పార్వతుల పెండ్లి అంగ రంగా వైభోగంగా జర్పించడం జరుగుతుంది. 28న భక్తులు అభిషేకలు, అర్చనలు మార్చ్ 1వ తేదీన రాజరాజేశ్వరునికి సాయంత్రం గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి నుంచి అంబలి నైవేద్యం నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణాలు చేయడం జరుగుతుంది. 2న మధ్యాహ్నం ఒంటి గంటకు కుస్తీ పోటీలు నిర్వహించి అదే రాత్రి 12గంటలకు శివ పార్వతుల నాగవెల్లి కార్యక్రమాలు



జరిపిన తరవాత జాతర కార్యక్రమాలు ముగియడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు.



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్
మహ కుంభమేళా.. పుణ్యం సన్నాం చేసినా ఉమ్మడి అదిలాబాద్ డిసిసిబి చైర్మన్ దంపతులు అడ్డి భోజ రెడ్డి - లావణ్య రెడ్డి

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉమ్మడి జిపి ఉద్యోగులు



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : పెంబి మండల్ వెంకంపొచంపాడ్ రాయదారి గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు ఉద్యోగుల ఆధ్వర్యంలో సాయం చేయడం జరిగింది కిషన్ సార్ బాబూసింగ్ సార్ నెహ్రూB. వేంకట్రాం R బాబూసింగ్ M సురేష్ వసంత్ తరచంద్ ఒక్క ఒక్క కుటుంబానికి 10000 వేల చొప్పున ఇవ్వడం జరిగింది ఇలాంటి సమస్యలు మరోకిరి రావద్దు అని వారు అన్నారు

# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వెంకటేష్ నేత వెంటనే క్షమాపణ చెప్పాలి.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వెంకటేష్ నేత చెన్నూరు ఎమ్మెల్యే శ్రీ వివేక్ వెంకటస్వామి పై వ్యక్తిగత విమర్శలకు పాల్పడాన్ని మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. వెంకటేష్ నేత వ్యక్తిగత ప్రయోజనాల కోసం బిజేపి ఏజెంట్ ల వనిచేసన్తా వివేక్ వెంకటస్వామి మాలలసింహ గర్జన, మాలల జనాభాను అడ్డుపెట్టుకొని ఎస్సీ వర్గీకరణను స్వప్రయోజనాల కోసం అడ్డుకుంటున్నారని అనడం సరికాదు. వారి యొక్క తండ్రి గడ్డం వెంకటస్వామి గారు దళితుల ఐక్యతకు అభివృద్ధికి కొన్ని దశాబ్దాల కృషి చేయడం జరిగింది. వెంకటేష్ నేత మరియు మందకృష్ణ ఏనాడు ఎస్సీ ఎస్టీ బీసీ లకు నష్టం కలిగించే ఇబిసి రిజర్వేషన్ గురించి గానీ, జీవో నెంబర్ 29 గురించి మాట్లాడరు




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు మాల సంఘం నాయకులు

గాని వెంకటేష్ నేత గారు ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. వెంకటేష్ నేత గారు ఇకనైనా మీ యొక్క ప్రవర్తన మార్చుకోవాలని మరియు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎస్సీ రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,మేకల మల్లన్న , ఏరా సుధీర్, పాశం రాఘువేంద్ర సింగరి అశోక్, మేదరి స్వామి,బోండ్ల భూమన్న, విమల నర్సింలు, అధికారి రాములు, పోశెట్టి, పొచ్చన్న ,రాజు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల్లను కలసి తాజా రాజకీయ పరిస్థితులను చర్చించిన శ్రీమతి అల్లూరి కృష్ణవేణి




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : గాంధీ భవన్ లో జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలాంబ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీతా రావు తో సమావేశమై సమకాలీన,తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి అల్లూరి కృష్ణవేణి .అనంతరం గాంధీ భవన్ లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కలాంబ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీతా రావు ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి అల్లూరి కృష్ణవేణి మరియు ఇతర మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు నిరుద్యోగులకు ఇస్తాం అని మాటలు చెప్పి మోసం చేసిన బీజేపీ వారికి ఓట్లు అడుగే అర్హత లేదు......

## ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ అభ్యర్థి ఊట్కూరి. నరేందర్ రెడ్డి పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ నేడు పట్టభద్రులను ఓటు అడిగే అర్హత బీజేపీ పార్టీకి లేదని విమర్శించారు బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతీ ఏటా ఇస్తాం అన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ పోయాయి అని బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీరు చూస్తుంటే ఓడనెక్కే దాకా ఓడ మల్లన్న ఓడ దిగినాకా బోడ మల్లన్న అనే చెందంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ తీరు ఉందని బీజేపీ ప్రభుత్వానికి నిరుద్యోగులను ఓట్లు అడిగే అర్హత లేదని గోవింద్ నాయక్ విమర్శలు చేశారు నిరుద్యోగ యువకులారా విజ్ఞతతో ఆలోచించండి మాట ఇచ్చినం ఇచ్చిన మాట ప్రకారం 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర దేశంలోనే మొదటి ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ సంక్షేమ రాజ్యానిదే అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం జరిగింది అని అందుకే నిరుద్యోగ పట్టభద్రులందరు పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి ఊట్కూరి. నరేందర్ రెడ్డి కే మీ అమూలయమైన మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు...కూ

# కాంగ్రెస్ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

ముధోల్ : కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని చించాల, వెంకటాపూర్, ఎడ్ బిడ్, రాం టెక్, మచ్క ల్, ముద్గల్,ఆష్టా, బ్రహ్మంన్ గాం, గన్నోర, తదితర గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నరేందర్ రెడ్డి కి మద్దతు తెలుపాలని ఓటర్లను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,కిషన్ పటేల్,దిగంబర్,సాయినాథ్,అరీప్,సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఖాలీద్,సుధాకర్,గంగారెడ్డి, రాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీస్...... మీ పోలీస్.

## ఎన్నికల సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఐఏఎస్ మరియు ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్,





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఈరోజు ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అభిలాష ఆభినవ్ మరియు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఐపిఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశం లొ పాల్గొని 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రశాంతంగా నిర్వహించాలని అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి నియమాలు పాటించాలని తెలియజేశారు.

# జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -XI వ విడుతలో 66 మంది బాలకార్మికులకు విముక్తి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : ఆపరేషన్ స్మైల్ –XI వ విడుతలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు ప్రశంసా పత్రాలు జారీ: నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి . జానకి షర్మిల ఐపిఎస్ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ –XI విడుతలో జిల్లా వ్యాప్తంగా 66 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ –XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 66 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 64 మంది మగ పిల్లలు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 66 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 30 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ – XI లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ గారు అభినందించారు.. అన్ని జిల్లాల కంటే ఎక్కువగా కేసులు పెట్టి బల కార్మికులను విముక్తి చేయటం లో కృషి చేసిన అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేసిన ఆపరేషన్ స్మైల్–10 బృందంలో పని చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బంది కి ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రశంసా పత్రాలను ఎస్పి గారు ఇచ్చి వారు నెల రోజుల కృషిని దాని ద్వారా వచ్చిన ఫలితాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, రాజేష్ మీన ఐపిఎస్, నాగలక్ష్మి సీడీపీవో, వాహిద్ CWC చైర్మన్, రాజా లింగు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మురళీ డిసిపిఒ మరియు ఆపరేషన్ స్మైల్ –XI వ విడుతలో బాధ్యతలు నిర్వహించిన అధికారులు పాల్గొన్నారు

# రామ్ లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ రామ్ లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో వారు మాట్లాడారు. సమాజాన్ని మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివి అన్నారు. బంజారా కులస్తుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని పేర్కొన్నారు



సభలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

# గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు బొంపెల్లి భూమన్న అకాల మరణం సమాజానికి తీరనిలోటని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు.





కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు బొంపెల్లి భూమన్న అకాల మరణం సమాజానికి తీరనిలోటని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. సోమవారం బాధిత కుటుంబాన్ని ఆదిలాబాద్ లోని వారి నివాసంలో పరామర్శించారు. ముందుగా బొంపెల్లి భూమన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట బిజేపీ నాయకులు ఉన్నారు

# పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6571 మంది ప్రథమ సంవత్సరం, 6562 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం 13133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 20 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ సమీక్షిస్తూ, జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలలో 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. ఇప్పటివరకు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసుహొహొబందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిపరుశురాం, డిఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ అధికారి వెంకటేశ్వర్లు, పోస్ట్ మాస్టర్ వెంకటరావు,ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ .అల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ కార్యకర్త లతో మాజీ జెడ్పిటిసి సూర్యం రెడ్డి




పట్టభద్రుల ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహిస్తున్న మాజీ జెడ్పిటిసి సూర్యం రెడ్డి

నిర్మల్ జిల్లా భైంసా ఫిబ్రవరి 24 అమృత్ తెలంగాణ భైంసా మండలం పెండపెల్లి గ్రామము లో ఈ నెల 27 న జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల ను కలసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. అల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి,కి మొదటి ప్రాధన్యత ఓటు వేసి గెలిపించాలని భైంసా మండల మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి, కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలో 54 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టిదని గత పాలకులు నిరుద్యోగులకు చేసింది ఏమి లేదని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, నిరు ద్యోగుల గళాన్ని శాసన మండలి లో గట్టిగా వినిపిస్తారని అన్నారు ఇట్టి కార్యక్రమం లో భైంసా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# భారత ఎన్నికల సంఘం మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ,కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెండవ విడత శిక్షణా తరగతులలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

1. భారత ఎన్నికల సంఘం మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ,కరీంనగర్ పట్టభద్రుల, ఉపాద్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెండవ విడత శిక్షణా తరగతులలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా .

2. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికల విధులలో కేటాయించబడిన సిబ్బంది తమ ఓటును ఉపయోగించుకుంటున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

3. భారత ఎన్నికల సంఘం మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ,కరీంనగర్ పట్టభద్రుల, ఉపాద్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మైక్రో అబ్జర్వర్స్ శిక్షణా తరగతులలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండవ విడత శిక్షణ, కలెక్టరేట్ కార్యాలయం లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్న తీరును , మైక్రో ఆబ్సార్వర్ శిక్షణా తరగతులలో పాల్గొని భారత ఎన్నికల సంఘం మెదక్,నిజామాబాద్, అదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల,ఉపాద్యాయ నియోజక వర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన రెండవ విడత శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి పాల్గొని మాట్లాడుతూ నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలతో కూడిన పట్టభద్రుల, ఉపాద్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27 న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆన్నారు. 27 వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉ ంటుందని, పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26 వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన మెటీరియల్ మొత్తం సరి చూసుకోవాలని ఆన్నారు. అధికారఎన్నికల కమిషన్ మార్గదర్శకాల నియమ నిబంధనలను పాటిస్తూ , బాధ్యతాయుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలేట్ పేపర్స్ ఎలా వినియోగించాలో వివరించారు. అనంతరం సాయంత్రం అబ్జర్వర్ల శిక్షణా తరగతుల లో ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమని, మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల నియమ నిబంధనలు సూచనలను తప్పకుండా పాటించాలన్నారు. ఈనెల 27న జిల్లాలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా , .ఎన్నికల నిర్వహణలో కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని, నివేదికలను త్వరగా అందజేయాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో తమ పాత్ర ఏమిటో స్పష్టంగా తెలుసుకుని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 28 మంది మైక్రో అబ్జర్లర్లను నియమించడం జరిగిందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నరు. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఓటర్స్ పోస్టల్ బ్యాలెట్ లో 96 మంది లో 62 మంది సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓ లు అబ్జర్వర్లకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్లు రాజేశ్వర్ , జగన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, తహసిల్దార్ శ్రీనివాస్, %ూూ% రామిరెడ్డి , పీ.ఓలు, ఏ.పీ.ఓ లు అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు బ్యాంకులు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోమవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి నుంచి ఈ నెల 28 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఉన్నతి కోసం బ్యాంకులు ఎన్నో రకాల సదుపాయాలను కల్పిస్తున్నాయని తెలిపారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారిత సాధించడానికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకు సహకారంతో మహిళలు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత పై మహిళలు అందరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 25న మంగళవారం 2కే రన్ నిర్వహించాలని, యువత, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.



పోస్టల్ విడుదల చేస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఆర్డీఓ రత్న కళ్యాణి, డిఆర్డీఓ విజయలక్ష్మి, డిఈఓ. పి.రామారావు, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిఎంహెచ్ఓ రాజేందర్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిహెచ్ఎస్ఓ రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూల్ సైడ్ స్వర్గం చూపిస్తున్న నటి



తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. తెలుగులో వరుసగా యువహీరోల సరసన అవకాశాలు అందుకుంది ఉత్తరాది బ్యూటీ సోనారిక బదోరియా. జాదుగాడు చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత నాగశౌర్య సరసన నటించింది. బెల్లంకొండ స్పీడున్నోడు లోనూ సోనారికా నటించింది. ఈడోరకం ఆడోరకం లో మంచు హీరోతో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లింది. ఇంద్రజిత్ అనే తమిళ చిత్రంలోనూ నాయికగా నటించింది. నిజానికి ఈ బ్యూటీ ఆరంభం టీవీ సీరియళ్లతో పాపులరైంది. హిందీలో హరహర మహదేవ్ సీరియల్ తో సోనారిక నటిగా మంచి పేరు తెచ్చుకుంది. ఇటీవల ఓటీటీలో అవకాశాలొస్తున్నాయని కథనాలొచ్చాయి. మరోవైపు సోనారిక సోషల్ మీడియాల్లోను స్పెషల్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా ఈ బ్యూటీ బికినీ ట్రీట్ యువతరంలో చర్చగా మారింది. అద్భుతమైన ఆనందాలతో పూల్ సైడ్ ప్యారడైజ్ అంటూ అందమైన బ్లూ స్విమ్ సూట్ ఫోటోగ్రాఫ్స్ ని షేర్ చేసింది. పూల్ లో ఈతకు వెళుతున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి.. సోనారిక స్లైస్-ఆఫ్-లైఫ్ సిరీస నో కిడ్డింగ్ లో నటించిన సోనారిక కరణ్ (రజ్దాన్) సర్ చిత్రం హిందుత్వ%-%లో నటించింది. లక్నో బ్యూటీ సోనారికకు బిజనెస్ మేన్ వికాష్ పరషార్ తో ఇంతకుముందు నిశ్చితార్థమైంది. ఈ జంట ఫోటోలు కూడా అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. తొమ్మిదేళ్ల ప్రేమాయణం తర్వాత సోనారిక తన చిరకాల ప్రియుడు వికాస్ పరాశర్‌ను 2024 ఫిబ్రవరి 18న వివాహం చేసుకుంది. రణతంబోర్‌లోని నహర్‌గఢ్ ప్యాలెస్‌లో హిందూ సాంప్రదాయంలో ఈ జంట వివాహం జరిగింది. అందుకు సంబంధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి.

# విలన్లకే భయం పుట్టించే అర్జున్ సర్కార్ అర్జున్ సర్కార్

అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. నేచురల్ స్టార్ నాని ప్రతీ సినిమాతో కూడా డిఫరెంట్ కంటెంట్ తో సర్ ప్రైజ్ చేస్తున్నాడు. ఎలాంటి సినిమా చేసినా కూడా అందులో ఏదో ఒక కొత్త పాయింట్ ఉండాల్సిందే. అయితే ఈసారి హిట్ 3లో నాని ఎంచుకున్న పాత్ర ఊహాలకందని ఊచకోత తరహాలో ఉన్నట్లు అనిపిస్తోంది. అర్జున్ సర్కార్ అనే పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, నాని తన అగ్రెసివ్ యాటిట్యూడ్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. అతని లుక్, బాడీ లాంగ్వేజ్, ఎక్స్‌ప్రెషన్స్ మొత్తం కొత్తగా ఉన్నాయి. నేడు నాని పుట్టినరోజు సందర్భంగా రిలీజైన టీజర్‌లో నాని ఊచకోత అంటే ఏంటో చూపించాడు. కాశ్మీర్ బ్యాక్ డ్రాప్స్, టెర్రర్ అలాగే మర్డర్ మిస్టరీ లాంటి అంశాలు గట్టిగానే ఉన్నట్లు అర్థమవుతుంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి హిట్ సీరీస్ ను యాక్షన్ బ్యాక్ డ్రాప్ గట్టిగానే ప్లాన్ చేసినట్లు అర్థమవుతుంది. ఇక అతని లాటికి దొరికితే విలన్స్ కు కష్టమే అన్నట్లు క్యారెక్టర్ ను హైలెట్ చేశారు. మొదటి సారి చూసిన వెంటనే, నాని స్క్రీన్ ప్రెజెన్స్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. తెల్లటి సూట్, బ్లాక్ బో టై, చేతిలో రక్తం అంటిన కత్తి ఈ లుక్ చూసినవాళ్లలో వణుకు పుట్టించేలా ఉంది. నాని ఈ సినిమాలో విలన్లను తరిమికొట్టడమే కాదు, వాళ్లు అనుకున్నది కన్నా పదింతలు భయంకరంగా బదులిచ్చే పోలీస్‌గా మారాడు. టీజర్‌లో నాని వేసే ప్రతి స్టెప్, చూపించే ప్రతి ఎక్స్‌ప్రెషన్ ఒక రేంజ్‌లో ఉంది. ప్రత్యేకంగా ఫైట్ సీక్వెన్స్ అయితే ఈ సినిమాలో హైలైట్‌గా నిలిచేలా ఉంది. నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేయడం, విలన్లను చూస్తూ సరిగ్గా స్మైల్ ఇస్తూ దాడి చేయడం, టీజర్ మొత్తాన్ని హై ఓల్టేజ్ స్థాయిలో ఉంచింది. హిట్ 3 కేవలం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ మాత్రమే కాదు, ఒక బ్రూటల్ యాక్షన్ మూవీ అని చెప్పకనే చెప్పింది. హిట్ ఫ్రాంచైజ్‌లో ఇదే మోస్ట్ వయలెంట్ చాప్టర్ అని టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. దర్శకుడు శైలేష్ కొలను ఈసారి కథను మరింత హార్డ్ హిట్టింగ్‌గా తీసుకువచ్చినట్లు అర్థమవుతోంది. హిట్ 1, 2లతో పోలిస్తే, ఈ సినిమాలో యాక్షన్ కూడా డబుల్ అయింది. ఒక కేసును చేదించడంలో అర్జున్ సర్కార్ ఎంతవరకు వెళ్తాడో, ఎంత కఠినంగా వ్యవహరిస్తాడో టీజర్ చూపిస్తోంది. ఈ సినిమాను ప్రశాంతి త్రిపిర్నేని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ప్రతి షాట్‌లోనూ గ్రాండ్‌నెస్ కనిపిస్తుంది. టీజర్‌లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ అన్ని హై క్వాలిటీ టెక్నికల్ వర్క్‌ను ప్రతిబింబిస్తున్నాయి. నాని హిట్ 3లో అందించే థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ వేరే స్థాయిలో ఉంటుందని చెప్పవచ్చు. ఇక హిట్ 3 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఇక టీజర్ కంటే సినిమా ఇంకెంత వయలెంట్‌గా, థ్రిల్లింగ్‌గా ఉండబోతుందో చూడాలి.




# అనుపమ ఫ్యాన్స్ అప్సెట్ లో ఉన్నారెందుకు..?

మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. చేస్తున్న సినిమాలు కూడా ఆమె స్థాయికి తగినవి కాదని కూడా ఆమె ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అనుపమ కెరీర్ స్టార్టింగ్ లోనే మంచి సినిమాలు చేసింది. అంతేకాదు అప్పట్లో కాస్త బొద్దుగా కనిపించిన అమ్మడు ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఐతే స్లిమ్ గా అవ్వాలన్నది తన ఆలోచనో లేదా ఎవరైనా సలహా ఇచ్చారో కానీ అమ్మడు ఎప్పుడైతే స్లిమ్ గా మారిందో ఆమెకు ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. ఆశించిన పాత్రలు రాక చేసేది ఏమి లేక వచ్చిన సినిమాలనే చేస్తుంది అనుపమ. తెలుగులో రవితేజ లాంటి స్టార్స్ తో ఛాన్స్ అందుకున్నా లక్ కలిసి రాలేదు. ఇక తమిళ్ లో అమ్మడు యువ హీరోల సరసన నటిస్తుంది. లేటెస్ట్ గా ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించింది అనుపమ. అందులో అనుపమ ఫస్ట్ హాఫ్ వరకు హీరోయిన్ గా కనిపించినా సెకండ్ హాఫ్ అది సపోర్టింగ్ రోల్ లా అనిపిస్తుంది. అనుపమతో పాటు ఈ సినిమాలో నటించిన కయదు లోహర్ స్క్రీన్ ని ఎట్రాక్ట్ చేసింది.






# ఆ మూడు సినిమాలతో యష్ గేమ్ ఛేంజ్?



కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. రొటీనిటీని బ్రేక్ చేయడమే హీరోయిజం ఈరోజుల్లో. అలాంటి రొటీనిటీని బ్రేక్ చేసాడు కాబట్టే ప్రభాస్ ని ప్రపంచం గుర్తుంచుకుంది. అతడిని పాన్ ఇండియన్ స్టార్ ని చేసి నెత్తిన పెట్టుకున్నారు జనం. కన్నడ ఇండస్ట్రీ నుంచి యష్ అలాంటి గుర్తింపు సంపాదించాడు. బాలీవుడ్ టాలీవుడ్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ కన్నడ ఇండస్ట్రీ నుంచి కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2 చిత్రాలు సాధించిన ఘనవిజయాలు సర్వత్రా ఆసక్తిని పెంచాయి. ఒకే ఒక్క కేజీఎఫ్ కన్నడ సినిమా గురించి జాతీయ స్థాయిలో చర్చించుకునేలా చేసింది. కేజీఎఫ్ ఫ్రాంచైజీ అపూర్వమైన విజయం యష్ కెరీర్‌ను మార్చడమే కాకుండా కన్నడ చిత్ర పరిశ్రమలోనే గర్వం, ఆశయాన్ని నింపింది. 2018లో 'కేజీఎఫ్ : చాప్టర్ 1' విడుదలైన తర్వాత యష్ పాన్-ఇండియా స్టార్ గా ఆవిర్భవించాడు. అతడు తన నటనతో అందరి మనసులు గెలుచుకున్నాడు. కన్నడ ఇండస్ట్రీకి అతి పెద్ద పాన్ ఇండియన్ ఆశా ద్వీపంగా కనిపించాడు. జాతీయ వేదికపై అంతగా గుర్తింపు లేని కన్నడ ఇండస్ట్రీకి రాకింగ్ స్టార్ యష్, ప్రశాంత్ నీల్ వల్ల గుర్తింపు వచ్చిందనడంలో సందేహం లేదు. ఈ కీర్తిని మరింత ఎత్తులకు చేర్చడానికి యష్ అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాడు. కేజీఎఫ్ , కేజీఎఫ్ 2 తర్వాతా యష్ తెలివైన అడుగులు వేస్తున్నాడు. అతడు టాక్సిక్, రామాయణం లాంటి వైవిధ్యమైన సినిమాలను ఎంపిక చేసుకున్నాడు. కేజీఎఫ్ తో వచ్చిన సూపర్‌స్టార్‌డమ్ ను కిందికి లాక్కెళ్లే ప్రాజెక్టులను అతడు ఎంపిక చేయలేదని ఈ లైనప్ చెబుతోంది. అతడు నటిస్తున్న టాక్సిక్, రామాయణం ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ చిత్రాల జాబితాలో ఉన్నాయి. టాక్సిక్, రామాయణం తర్వాత కేజీఎఫ్ 3 కోసం ప్రణాళికలు రచిస్తున్నాడు. యష్ బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా కొత్త సినిమా అవకాశాలను కూడా అన్వేషిస్తున్నాడు. అతడి ఎంపికలు ప్రత్యేకమైనవి. భారతీయ సినిమా పరిధులను విస్తరింపజేసే ఆలోచనలు యష్ కు ఉన్నాయి. బాక్సాఫీస్ గణాంకాలకు మించి, అతని ప్రయాణం అభిరుచి, పట్టుదల గురించి ఇప్పుడు ప్రతి ఒక్కరూ చర్చిస్తున్నారు. యష్ భవిష్యత్ లో రాజమౌళి, లక్ష్మణ్ ఉటేకర్ (చావా, యూరి చిత్రాల దర్శకుడు) వంటి దర్శకులతో పని చేయాలని భావిస్తున్నట్టు తెలిసింది. సరిహద్దులు దాటి ప్రణాళికల్ని విస్తరించడం ఎలానో యష్‌కు తెలుసు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com